క్లుప్తంగా

షాద్‌నగర్‌కు చేరుకున్న ఈవీఎంలు



ఈవీఎంలను తీసుకెళ్తున్న సిబ్బంది

షాద్‌నగర్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు బుధవారం సాయంత్రం షాద్‌నగర్‌కు చేరాయి. పట్టణంలోని మినీస్టేడియంలో అధికారులు ఈవీఎం యంత్రాలను పటిష్ట బందోబస్తు మధ్య భద్రపరిచారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 252 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

శంకర్‌పల్లిలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

- పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయమోహన్ రెడ్డి

శంకర్‌పల్లి: శంకర్‌పల్లిలో గురువారం కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కె.ఉదయమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని పల్లె రుచులు హోటల్ మెదటి అంతస్తులో కాంగ్రెస్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ఉ దయం 10గంటలకు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.

మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అశ్వక్ అలీ

- పీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా సోహేల్



నియామక పత్రం అందజేస్తున్న పామెన భీంభరత్, మధుసూదన్‌రెడ్డి

షాబాద్: పీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అశ్వక్ అలీని నియమించినట్లు పీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా సోహేల్ తెలిపారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ముమ్మరంగా ప్రచారం చేయాలని, అదే విధంగా బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు, అవినీతి పాలనను ప్రజలకు వివరించాలన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన్నందుకు కష్టపడి పార్టీ కోసం పని చేస్తానని సయ్యద్ అశ్వక్ అలీ చెప్పారు. తనను నియమించినందుకు అబ్దుల్లా సోహేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల యూత్ అధ్యక్షుడు పెంటారెడ్డి, రవీందర్, రహుల్‌గుప్తా, అక్తర్‌పాషా, రషీద్‌పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మాలెపల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా యువకులకు క్రీడోత్సవాలు నిర్వహించారు. రెండు రోజులపాటు యువకులకు క్రికెట్, వాలీబాల్, క్యారం, చెస్, రింగ్‌బాల్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన యువకులకు డీఏఓ పబ్బతి రాములు, మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, స్థానిక నాయకులు రవి కుమార్, రమణ, కృష్ణయ్య, శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, చంద్రయ్యలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు చేవెళ్లలో కాంగ్రెస్ సమావేశం

చేవెళ్ల: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జె. శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఉదయం 10:30గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్, నియోజకవర్గం నాయకులు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్‌నాయకులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

వీర్లపల్లి విజయం ఖాయం



కేశంపేట: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్‌రూరల్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రతాప్‌రెడ్డి, వీర్లపల్లిశంకర్

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్
- వెల్జర్లలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరికలు

షాద్‌నగర్‌రూరల్: ప్రజలు కాంగ్రెస్‌కి బ్రహ్మరథం పడుతున్నారని, పార్టీ అభ్యర్థి వీర్లపల్లిశంకర్ విజయం ఖాయమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెల్జర్ల గ్రామంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ జాంగారినర్సింలు, జాంగారి రవి, అనిమిగణేశ్‌గౌడ్, కావలి నర్సింలు, దాస్యనాయక్‌తో పాటు 150మంది మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వీర్లపల్లిశంకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చే రారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చౌలపల్లిప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ నిరుపేదలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ అధికారంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని ఆరోపించారు. దళితబంధు నిరుపేద దళితులకు కాకుండా పార్టీ నాయకులకు ఇచ్చారని, బీసీబంధు పేరుతో సీఎం కేసీఆర్ బీసీలను మరోమారు మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మనర్సింహ్మారెడ్డి, ఉపసర్పంచ్ రాజు, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, తాండ్రశ్రవణ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి, కేశంపేట, సంగెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500లకే సిలిండర్‌ను అందజేస్తామన్నారు. మహిళలకు ప్రతీ నెల రూ. 2,500ల చొప్పున ఇస్తామని వారు తెలిపారు. నిరుద్యోగుల కోసం ఉద్యోగ క్యాలెండర్ వేస్తామని వారు చెప్పారు. పార్టీ గెలుపునకు కష్టపడిన ప్రతీఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రూప్లానాయక్, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కీసరి సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మొయినాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. చేవెళ్ల నియోజకవర్గం గతంలో కాంగ్రెస్ కంచుకోట అని మళ్లీ పూర్వ వైభవం తీసుకరావడానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పర్యటించి పార్టీని బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌ను గెలిపించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



బీఆర్ఎస్‌లో చేరిన చిన్నఎల్కిచర్ల గ్రామస్తులు

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంతోపాటు చిన్నఎల్కిచర్ల గ్రామంలో వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం చిన్నఎల్కిచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ దేనన్నారు. తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సయ్యద్ సాదిక్, రామకృష్ణ, రత్నయ్యతోపాటు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా శ్రేయస్సు

- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధునూదన్‌రెడ్డి



పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్

షాబాద్: కాంగ్రెస్‌తోనే ప్రజా శ్రేయస్సు సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నూతన కార్యాలయన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 గ్యాస్ సిలిండర్, ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణం, రైతుబంధు కింద ఎకరానికి ఏడాదికి రూ.16 వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎన్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, జయమ్మ వెంకట్‌రెడ్డి, రవీందర్, రషీద్‌పటేల్, అక్తర్ పాషా, రవీందర్‌నాయక్, రాహుల్‌గుప్తా, యాదయ్య, రవి, చెన్నయ్య, రుంగయ్య, శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టా చేయాలని రైతుల వినతి



ధ్రువ పత్రాలను చూపిస్తున్న బాలమణి

శంకర్‌పల్లి: గోపులారం గ్రామంలో వారసత్వంగా వస్తున్న భూమిని తన పేరుపై పట్టా చేయాలని గోపులారం గ్రామానికి చెందిన బాలామణి బుధవారం శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గోపులారంలోని సర్వే నెంబర్ 153లో 8గుంటల ఇనాం పట్టా భూమి పెరిగారి బాలయ్య పేరుపై ఉందని తెలిపారు. బాలయ్య మూడు సంవత్సరాల క్రితం మృతి చెందడంతో భార్య బాలామణి పేరుపై భూమిని పట్టా చేయాలని కోరారని తెలిపారు. రెవెన్యూ అధికారులు తన పేరుపై భూమిని చేయకుండా కాలయాపన చేయడం బాధాకరమన్నారు. మూడు సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన లాభం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంతో ఆర్ఐ తేజ రెండు సార్లు పంచనామ నిర్వహించినట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చే భూమి తన పేరుపై ఎందుకు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. కాగా బాలమణి పేరుపై ఓఆర్‌సీ కూడా ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తన పేరిట పట్టా చేయించాలని ఆమె కోరారు.

మాటకు కట్టుబడి ఉంటాం

- కాంగ్రెస్ అభ్యర్థి శంకర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, పక్కనే ప్రజలకు అభివాదం చేస్తున్న శంకర్

కొందుర్గు: ఇచ్చిన మాటకు కట్టబడి ఉంటామని, కాంగ్రెస్ ఎప్పుడూ మాట తప్పలేదని షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి శంకర్ అన్నారు. కాంగ్రెస్‌ను ఆదరించి మరోసారి గెలిపించాలని కోరారు. బుధవారం జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించి, సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను మెనిఫెస్టోలో పొందుపరిచిందన్నారు. తనకు ఓటువేసి గెలిపిస్తే ఐదేళ్లపాటు నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మరు : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

పదేళ్లపాటు బీఆర్ఎస్ నాయకులు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని, ఇక వారి మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. డబుల్‌బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టాక మరిచిపోయారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో గ్యాస్ సిలిండర్ ధర తగ్గించలేని ప్రభుత్వం ఇప్పుడు రూ. 400 వందలకే ఇస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కావలి రాజు, కృష్ణా రెడ్డి, ఎంపీపీ యాదమ్మ, బాల్‌రాజ్ గౌడ్, శ్యామ్‌సుందర్ రెడ్డి, రఘు, జమ్రుత్‌ఖాన్, బాబర్‌ఖాన్, ఖాదర్‌ఘోరి, పాండురంగారెడ్డి, క్రాంతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



ఆమనగల్లులో దుర్గామాత శోభాయాత్ర

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అంగరంగవైభవంగా నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. 11 రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాత శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరలు, లడ్డూ వేలం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి.. సురసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, కోశాధికారి డా.శ్రీనివాస్, సభ్యులు లక్ష్మయ్య, కండె హరిప్రసాద్, చంద్రశేఖర్, రాము తదితరులు ఉన్నారు.

పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో..

ఆమనగల్లు పట్టణంలోని భక్తమార్కండేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం ఆవరణలో దుర్గమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి శివ లింగం, కోశాధికారి సత్యరాములు పాల్గొన్నారు.

పార్టీకి ఎలాంటి నష్టం లేదు

పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్

తాండూరు రూరల్: ఎవరూ పార్టీ మారిన బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వార్థం కోసం పార్టీ మారుతున్నారని.. ప్రజలు తమవైపే ఉన్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమ్మవారి చీర వేలం



నిమజ్జనానికి తరలుతున్న దుర్గామాత

ఇబ్రహీంపట్నం: దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని చర్లపటేల్‌గూడలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాతను బుధవారం అట్టహాసంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా అమ్మవారి చీరను రూ.78,001 చిట్టి రమేశ్, ముక్కుపుడకను రూ.51,001 చిట్టి రాములు, అమ్మవారి లడ్డూను శేరిగూడకు చెందిన జగన్ రూ. 52,001కు కైవసం చేసుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మారమోని నగేశ్, ఉపాధ్యక్షుడు కర్రె శేఖర్‌లు తెలిపారు.

కిసాన్‌మోర్చా కార్యదర్శిగా రవీందర్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కొత్త కుంటతండాకు చెందిన రవీందర్‌నాయక్‌ను నియమించారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రవీందర్‌నాయక్‌కు నియామకపత్రాన్ని మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్, మండల బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి ప్రభాకర్, నాయకులు నర్సింహ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం నిషేధించాలి

టీపీసీఐ అభ్యర్థి మాధవరెడ్డి

ఇబ్రహీంపట్నం: అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు రాష్ట్రంలోని మద్యాన్ని నిషేధించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీపీసీఐ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో మద్యం ఎరులైపారుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తోందని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ నాయకులు శేఖర్, జంగారెడ్డి, నానునాయక్, సత్తయ్య, సైదయ్య, నీలమ్మలు పాల్గొన్నారు.

కసిరెడ్డిని గెలిపిస్తేనే అభివృద్ధి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అన్నారు. ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో బుధవారం నారాయణరెడ్డికి మద్దతుగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఆమనగల్లు అధ్యక్షుడు శ్రీకాంత్, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఫరీద్, నాయకులు సాయిలు, సుదర్శన్, కృష్ణ, రాములు, బల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం పనిచేయాలి

- చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్



షాబాద్: కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

షాబాద్: కార్యకర్తలు గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుంటికూర అర్జున్, నాయకులు భీమయ్య, వెంకటయ్య, జంగయ్య, వెంకటయ్య, యాదయ్య, శంకరయ్యల ఆధ్వర్యంలో 150 మంది నాయకులు, గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవ తీర్మానంతో ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మాణం చేశారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్: వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్: చేవెళ్లలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎలుకగూడ, కుత్బుద్దీన్‌గూడ, చందానగర్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ప్రజలను కలిసి తనకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ పల్లెకు, ప్రతీ ఇంటికి అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ 70 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని సీఎం కేసీఆర్ పదేళ్లలో చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కొంపల్లి అనంత రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, జెడ్పీటీసీ శ్రీకాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవుఫ్, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సిహ్మాగౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ శ్రీహరి, సర్పంచ్‌లు కుమార్, పద్మమ్మ, ఎంపీటీసీ మల్లేశ్, పరమేశ్, సురేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజలో పాల్గొన్న సీఐ ప్రతాప్‌లింగం దంపతులు



షాబాద్: చెక్కును అందజేస్తున్న దోనూరు గోపాల్

- పట్టణ సీఐ ప్రతాప్‌లింగం

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పట్టణ సీఐ ప్రతాప్‌లింగం అన్నారు. దేవీశరన్నవరాత్రి ముగింపు ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి పట్టణంలో శివమారుతి గీతా అయ్యప్ప మందిరంనుంచి ప్రారంభమైంది. ఈ ఊరేగింపులో పట్టణ సీఐ ప్రతాప్‌లింగం దంపతులు పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రతాప్‌లింగం మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లిశంకర్, మున్సిపల్ చైర్మన్ కొందూటినరేందర్, మాజీ చైర్మన్ అగ్గనూరివిశ్వం, కౌన్సిలర్లు అగ్గనూరివిశాలవిశ్వం, రెటికల్‌సందీశ్వర్, బొబ్బిలిప్రవీణ్, అగ్గనూరిబస్వం, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని దోనూరు గో పాల్ పేర్కొన్నారు. షాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ మల్లన్న స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.11లక్షలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామల్లో దేవాలయాలు నిర్మించి పూజలు చేస్తే మంచి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తి, దేశభక్తి, పితృభక్తి, సంఘభక్తి ఉండాలని సూచించారు.

'సత్తు'కు శుభాకాంక్షలు తెలిపిన కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మధ్య వేడుకలను నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వెంకటరమణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, చిలుకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



కాంగ్రెస్‌లో చేరిన మల్కాపూర్, తంగడపల్లి గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- కాంగ్రెస్‌లోకి పలు గ్రామాల నుంచి చేరికలు

చేవెళ్ల: చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన సమక్షంలో మల్కాపూర్, తంగడపల్లి గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతీఒక్కరు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ కోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శైలజ, సమత, ఆగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మధుసూదన్ గుప్తా, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, పడాల రాములు, మధుసూదన్‌రెడ్డి, పాండు, పెంటారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.